ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 18.07.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వైద్య సదుపాయాలు అందరికీ సులభంగా అందుబాటులో ఉండేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.
2. మహారాష్ట్రలోని గడ్చిరోలి - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో నిన్న సాయంత్రం పోలీసులతో జరిగిన ఎన్ కౌంటర్లో 12 మంది నక్సలైట్లు మరణించారు.
3. విదేశాలలో మొట్టమొదటి జన్ ఔషధి కేంద్రాన్ని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ నిన్న మారిషస్‌లో ప్రారంభించారు.
4. ఐసీసీ పురుషుల టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్ లో భారత ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ రెండో స్థానాన్ని నిలబెట్టుకోగా, యశస్వి జైస్వాల్ ఆరో స్థానంలో నిలిచాడు.

-------

## JITENDRA SINGH-PRC WORKSHOP

వైద్య సదుపాయాలను సులభంగా అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు అత్యాధునిత సాంకేతికను వినియోగించాలని శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వంటి తాజా సాంకేతికత వైద్య రంగంలో సామర్థ్యాన్ని పెంచుతూ విప్లవాత్మక మార్పులకు దోహదపడుతోందని దాంతో పౌరులకు మెరుగైన వైద్య సేవలు అందించే వీలు కలుగుతోందని చెప్పారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ మంత్రి, తక్కువ ధరలో మెరుగైన వైద్య సేవలు

అందించడంలో మనదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందన్నారు. ప్రపంచ స్థాయిలో  ఆరు అతి పెద్ద బయో ఉత్పత్తిదారుల జాబితాలో మన దేశం కూడా చోటు దక్కించుకుందని చెప్పారు. ఆయుష్మాన్ కార్డ్,  డిజిటల్ హెల్త్ కేర్ మిషన్, పిఎం జన ఔషధి వంటి కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ఉటంకిస్తూ పౌరులకు అందుబాటులో వైద్య సేవలను అందించడం తమ ప్రభుత్వ ప్రాధాన్యమని మంత్రి పేర్కొన్నారు. వైద్య రంగంలో ప్రైవేటు, పబ్లిక్ రంగాల మధ్య సహకారం పెరగవలసిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ జితేంద్ర సింగ్ పునరుద్ఘాటించారు.

ఎన్ ఎస్ డి

**నడ్డా రివైజ్డ్**

ప్రపంచ ఔషధశాలగా మన దేశానికి ఉన్న గుర్తింపుని  నిలుపుకునే విధంగా, ప్రపంచంలో ఔషధాలు రంగంలో అగ్రగామిగా నిలిచేందుకు వైద్య రంగంలో అంతర్జాతీయ స్థాయి నియంత్రణ వ్యవస్థలను రూపొందించాలని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి నడ్డా చెప్పారు. ఇందుకోసం ఫార్మా రంగం వైద్య పరికరాల రంగంతో ఎప్పటికప్పుడు అనుసంధానమై అత్యుత్తమ స్థాయి ఉత్పత్తులను వెలువరించేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.  ఔషధ నియంత్రణ,  అలంకరణ ఉత్పత్తులు,  వైద్య పరికరాల పై ఏర్పాటైన సమీక్ష సమావేశాల్లో నడ్డా పాల్గొన్నారు. ఔషధాల ఉత్పత్తి ఎగుమతుల్లో మన దేశానికి గల స్థాయిని నిలుపుకునేందుకు కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ సి డి ఎస్ సి ఓ కాల పరిమితులకు లోబడిన పథకాలను తయారు చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో తయారయ్యే వైద్య ఉత్పత్తుల తయారీలో అత్యున్నత స్థాయి పారదర్శకతను ఏర్పరిచి విడుదలయ్యే ఉత్పత్తులు అంతర్జాతీయ స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సూక్ష్మ చిన్న మధ్యతరహ పరిశ్రమలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు  గురించి ప్రస్తావిస్తూ అధికారులు, సంబంధిత పక్షాలు, సమస్యలను అర్థం చేసుకొని ఉత్పత్తుల నాణ్యత నిలిచేలా ఆయా పరిశ్రమలకు చేయూతనివ్వాలని పేర్కొన్నారు.

## MORN. MAHARASHTRA -NAXALITES KILLED

మహారాష్ట్రలోని గడ్చిరోలి - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో గల ఎటపల్లి బ్లాక్ వద్ద నిన్న సాయంత్రం గడ్చిరోలి పోలీసు విభాగానికి చెందిన సి-60 కమాండోలు జరిపిన నక్సలైట్ వ్యతిరేక చర్యల్లో 12 మంది నక్సలైట్లు మరణించారు. ఎటపల్లి బ్లాక్‌లోని వందోలి గ్రామ అటవీప్రాంతంలో నక్సల్స్ వ్యతిరేక చర్యలు చేపట్టిన  పోలీసులపై నక్సలైట్లు కాల్పులు జరిపారు. పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో 12 మంది నక్సలైట్లు మరణించినట్లు గడ్చిరోలి పోలీసు సూపరింటెండెంట్ నీలోత్పల్ తెలిపారు. ఈ ప్రాంతంలో గాలింపు చర్యలను ముమ్మరం చేసినట్లు కూడా ఆయన తెలిపారు. ఎన్‌కౌంటర్ తర్వాత పోలీసులు 12 మంది నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలం నుంచి కొన్ని ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు.  ఈ ఎదురు కాల్పుల్లో, ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్, ఒక కానిస్టేబుల్ గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం నాగ్‌పూర్‌కు తరలించారు.  ఇదిలావుండగా, గత కొన్నేళ్లుగా జరిగిన నక్సల్‌స్ఎన్‌కౌంటర్లలో ఇదొక ప్రధాన ఎన్ కౌంటర్ అని ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌చెప్పారు. ఈ ఆపరేషన్ లో సాహసం ప్రదర్శించిన గడ్చిరోలి పోలీసులకు 51 లక్షల రూపాయల రివార్డును కూడా ఫడ్నవీస్‌ప్రకటించారు.

ఎన్ ఎస్ డి

## JAISHANKAR- JAN AUSHADI MAURITIUS

భారతదేశ మొట్టమొదటి విదేశీ జన్ ఔషధి కేంద్రాన్ని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మారిషస్‌లో నిన్న ప్రారంభించారు. ఈ ఏడాది ప్రారంభంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన వాగ్దానాన్ని నెరవేర్చే క్రమంలో ఈ జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభించినట్లు డాక్టర్ జైశంకర్ పేర్కొన్నారు. ఇండియా-మారిషస్ హెల్త్ పార్టనర్‌షిప్ ప్రాజెక్ట్ లో భాగంగా ప్రజారోగ్య సంరక్షణను పెంపొందించడానికి తక్కువ ఖర్చుతో కూడిన, మేడ్-ఇన్-ఇండియా మందులను ఈ జన ఔషధి కేంద్రం ద్వారా సరఫరా చేస్తారని మంత్రి చెప్పారు. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ మారిషస్‌లోని గ్రాండ్ బోయిస్‌లో భారత నిధులతో మెడి క్లినిక్ ప్రాజెక్ట్ ను ప్రారంభించారు. ఈ

సందర్భంగా మాట్లాడుతూ జైశంకర్, గ్రాండ్ పోయిస్ ప్రాంతంలో 16 వేల మందికి ఆరోగ్య సంరక్షణ కల్పించడానికి ఇది తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మారిషస్‌ప్రధాని ప్రవింద్‌కుమార్‌జుగ్నాధ్ తో ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎన్ ఎస్ డి

**PREZ SPEECH – BOOK**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పదవీ బాధ్యతలు చేపట్టిన మొదటి సంవత్సరం నుండి 75 ముఖ్యమైన ప్రసంగాలను సంకలనం చేసిన "వింగ్స్ టు అవర్ హోప్స్ - వాల్యూమ్ I" పుస్తకాన్ని ఈరోజు న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ విడుదల చేస్తారు. సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రభృతులు ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ పుస్తకాన్ని హిందీ, ఇంగ్లీషు భాషల్లో విడుదల చేస్తారు.

ఎన్ ఎస్ డి

**J&K-TOURISM**

జమ్మూ కాశ్మీర్ సరిహద్దు జిల్లా పూంచ్‌లో పర్యాటకం, సాహస కార్యకలాపాలను ప్రోత్సహించడానికి, జిల్లా యంత్రాంగం ఈ సంవత్సరం మరోసారి రివర్ రాఫ్టింగ్ ప్రచారాన్ని ప్రారంభించింది. పూంచ్‌ను సాహస యాత్రికులు, ప్రకృతి ఔత్సాహికులకు ఒక ప్రధాన కేంద్రంగా మలచడం ఈ ప్రచారం ముఖ్య ఉద్దేశ్యమని ఆకాశవాణి జమ్మూ ప్రతినిధి తెలియచేస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న బుధ అమర్‌నాథ్ యాత్రతో, సందర్శకులు ఈ రివర్‌రాఫ్టింగ్‌లో పాల్గొనే అవకాశం కూడా ఉంటుంది. ఈ ప్రాంతంలో సాహస క్రీడలను ప్రోత్సహించడానికి గో వైల్డ్ అడ్వెంచర్స్ చేస్తున్న ప్రయత్నాలను జిల్లా యంత్రాంగం అభినందించింది. ఈ నెల 22 వరకు కొనసాగుతుంది.

ఎన్ ఎస్ డి

## ICC T20 RANKINGS

ఐసీసీ పురుషుల టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్ లో భారత ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ రెండో స్థానాన్ని నిలబెట్టుకోగా, యశస్వి జైస్వాల్ ఆరో స్థానంలో నిలిచాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్ లో రుతురాజ్ గైక్వాడ్ కు ఒక స్థానం తగ్గి, ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌ను 4-1 తేడాతో కైవసం చేసుకున్న భారత ఆటగాళ్లు ఈ తాజా ర్యాంకింగ్స్ తో ఉత్సాహం పుంజుకున్నారు. పురుషుల టీ20 ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్ లో టాప్ టెన్‌లో ఉన్న ఏకైక భారత ఆటగాడు హార్దిక్ పాండ్యా ఆరో స్థానంలో నిలిచాడు. శ్రీలంకకు చెందిన వనిందు హసరంగ నంబర్‌వన్‌ర్యాంక్‌ను తిరిగి పొందాడు. కాగా, పురుషుల టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్ లో కెప్టెన్ రోహిత్ శర్మ ఆరో ర్యాంక్‌ను కైవసం చేసుకోగా, యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ ఒక స్థానం తగ్గి ఎనిమిదో స్థానానికి చేరుకున్నారు. మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ కూడా ఒక స్థానం తగ్గి పదవ ర్యాంక్‌కు చేరుకున్నాడు.

ఎన్ ఎస్ డి

## PREZ SPEECH - BOOK

The book "Wings to our Hopes - Volume I," which compiles 75 significant speeches from the first year of President Droupadi Murmu's tenure, will be released in New Delhi today. Union Agriculture Minister Shivraj Singh Chouhan will release the e-book in the presence of Information and Broadcasting Minister Ashwini Vaishnaw. The Publication Division has published this book. The book will be released in Hindi and English.

## MORN. MAHARASHTRA -NAXALITES KILLED

In Maharashtra, 12 naxalites were killed in an anti- naxal operation by C-60 commandos of Gadchiroli police last evening at Etapalli block in Gadchiroli -Chhattisgarh border. Naxalite opened fire on the police party which was carrying out anti- naxal operation in the forest of Vandoli village in Etapalli block. Police also counter fired in response.

Superintendent of Gadchiroli police Nilotpal informed that 12 Naxalites were killed in this encounter. He said, search operation has been intensified in this area. Post encounter, the police have recovered bodies of 12 naxalites. They have also recovered weapons including three AK-47 rifles, two INSAS rifles, one carbine, and one self-loading rifle. In this six hour gun battle, one Police Sub Inspector and a constable have been injured and they have been shifted to Nagpur for treatment. Meanwhile, Deputy Chief Minister and Home Minister Devendra Fadnavis said, this is one of the major Naxal encounter in the last few years. He also announced a reward of 51 lakh Rupees for the Gadchiroli police for their act of bravery.

**J&K-TOURISM**

In Jammu and Kashmir, in a move to promote tourism and adventure activities in the border district Poonch, the district administration has once again launched a river rafting campaign this year. Akashvani Jammu Correspondent reports that the initiative aims to position Poonch as a prime destination for adventure seekers and nature enthusiasts. With the ongoing Budha Amarnath Yatra, visitors will now have the opportunity to experience the thrill of river rafting as well. The district administration lauded the efforts of GoWild Adventures for their outstanding collaboration and commitment to promoting adventure sports in the region. The river rafting will held till July 22 from 11 AM to 5 PM and anyone who wants to experience river rafting can contact the number 7006109348. <><>

**JITENDRA SINGH-PRC WORKSHOP**

The Department of Pension and Pensioners' Welfare will be organizing the 54th Pre-Retirement Counselling (PRC) Workshop at the Convention Centre, Jammu tomorrow. Akashvani Jammu Correspondent reports that the workshop will be held under the presence of Dr. Jitendra Singh, Union Minister of State for Prime Minister's Office; Personnel, Public Grievances and Pensions. In the workshop, soon to be retiring employees, will be provided relevant information related to the retirement benefits and pension sanction process. The Department of Pension & Pensioners' Welfare conducts

Pre- Retirement Counselling workshops throughout the country for Central Government employees who are about to retire as part of Good Governance. 250 Central Govt./CAPFs retirees will be attending 54th Pre-Retirement Counseling (PRC) workshop. In order to facilitate the smooth transition for the retiring employees, various sessions on BHAVISHYA Portal, Integrated Pensioners Portal, Retirement Benefits, Family Pension, CGHS, Income Tax Rules, ANUBHAV, Digital Life Certificate, Investment modes and opportunities will be conducted.

**ICC T20 RANKINGS**

In the latest ICC Men's T20 Batting rankings released yesterday, India's Suryakumar Yadav has maintained his second position, while Yashasvi Jaiswal secured sixth spot. Ruturaj Gaikwad slipped one place to eighth in the batting rankings. Indian players have received major boost in the latest rankings following T20 series win by 4-1 against Zimbabwe. In Men's T20 All-Rounder rankings, Hardik Pandya is the only India player in top ten who secured sixth spot. Sri Lanka's Wanindu Hasarnga has maintained the number one spot. While, in the Men's Test Batting rankings, skipper Rohit Sharma secured sixth spot and young star Yashasvi Jaiswal slipped one spot to eighth. Former skipper Virat Kohli has also slipped to one place to tenth.

**JAISHANKAR- JAN AUSHADI MAURITIUS**

External Affairs Minister Dr S Jaishankar inaugurated India's first overseas Jan Aushadi Kendra in Mauritius yesterday. He was joined by Mauritius Prime Minister Pravind Kumar Jugnauth during the inauguration. In a social media post, Dr Jiashankar said this Aushadi Kendra is the delivery of the promise made by Prime Minister Narendra Modi earlier this year. He further said that the India-Mauritius health partnership project will supply cost-effective, Made-in-India medicines to augment public healthcare and enhance well-being. Earlier, External Affairs Minister Dr. S Jaishankar inaugurated the Mediclinic project at Grand Bois in Mauritius with Indian grant assistance, calling it the newest expression of our friendship. Speaking at the inauguration of the project, Dr. Jaishankar said, the initiative will provide secondary health care for 16,000 people in

the Grand Pois area. Expressing pride, the External Affairs Minister said that health is a priority and all of us have become health conscious.

**CB/CHIRAG/NET/0600 HRS**